# 9వ పఠనము

# దేనిని గూర్చి కని పెట్టవలెను.

## శోధన మరియు దానిని ఎట్లు ఎదుర్కొనవలెను.

మనము అనేకమైన బాధల గుండా అనుభవించుచూ వెళ్ళవెలెనని మనము జన్మింపబడితిమి. బైబిలు చెప్పునదేమనగా ఇదంతటికి మన పాత స్వభావము బాధ్యత. దానికి కారముణగా, దేవుడు ఆయన వాక్యములో ఉన్న నిబంధనల నుండి దూరమగుటయే. మనము తిరిగి జన్మించిన తరువాత దేవుని పిల్లలమని తీర్చుబడితిమి. ఇంకను పాపము చేయగలముకాని చేయకూడదు. ప్రాచీన జీవితములో అన్నింటిని ఎట్లు తారుమారు చేసితిమో, అట్లుకాక దేవుని మాటలు చేయుటకు పూనుకొందము. క్రైస్తవునికి పాపముచేయుట అవుసరము లేదు, ఎందుకంటే దేవుడు పాప శోధనలను జయించుటకు శక్తిని ఇచ్చి యున్నాడు.

> "సాధారముగా మనుష్యులకు కలుగు శోధనతప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు; మీరు సహింపగలిగినంతకంటే ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు. అంతేకాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడా తప్పించుకొను మార్గమును కలుగజేయును." (1 కొరింథీ 10:13)

మనము పాపమునకు శోధన పొందుట ఆవశ్యకముకాదు, ఎందుకంటే, దేవుడు మనకు సహాయమును మరియు బలమును అనుగ్రహించును.

## పాపము చేసిన యెడల ఏమిటి?

పాపము చేయుటకు శోధింపబడుట పాపముకాదు. యేసుకూడా శోధింపబడెను. (మత్తయి 4:1-11) ఆశోధనలలో పడిపోవుట పాపము. ఒక వేళ అప జయమెందిన యేసునందు మనకు పాపక్షమాపణ యున్నది. అయితే దేవుని యెదుట ఒప్పుకొని,

దేవునికి విధేయత చూపితే మరియు ఆయనను క్షమాపణ కోరిన యెడల ఆయన క్షమించును. మనము చేసిన తప్పును దేవుడు మర్చిపోవును. అని పాపము కొరకు, యేసు శిక్షింపబడెను; తీర్పుతీర్చుడెను మరియు తిట్టబడెను, కాని దేవునిని క్షమాపణను అడిగితే, ఆ పాపమును మరిచి, జీవితమంతయు పవిత్రముగాను దేవునియెదుట నిరాడంబముగా ఉందుము (1 యోహాను 1:9)

## యేసు మనకు సహాయము చేయును.

> "మన ప్రధాన యాజకుడు మన బలహీనతల యందు మనతో సహానుభవము లేకివాడు కాడుగాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను" (హెబ్రీ 4:15)

యేసుప్రభువు పాపము చేయబడుటకు శోధింపబడెను, గాని ఒక్కసారి కూడా పాపము చేయలేదు. మనమును అట్లే దేవునికి మన జీవితములను అప్పగించిన యెడల దేవుడు సహాయము చేయును.

## నీవేమైతే విత్తితితో దానినే కోయుదువు

ఈ లోకమును తెలిసిన ఒక సిద్ధాంతము దేవుని రాజ్యముల ఉన్నది; నీవు ఎత్తినదే నీవు కోతువు (లూకా 6:38). నీవు ఇష్టానుసారమైన పాపములు, దేవుని చిత్తమునకు అవిధేయత చూపుదువా, నీవు అసూయ, విచారము మరియు అపజయము అనే పంటను కోతువు. ఒకవేళ నీవు దేవుని కిష్టానుసారముగా బ్రతికితే, ఈ భూమిపై ఫలవంతమైన జీవితమును నెరవేర్చుదువు. దీని అర్థమేమనగా, మనము దేవుడు కావలసిన్నట్లు మనము జీవించవలెను గాని మన ఇష్టము కాదు. దేవుడు మనలో ఉంటే, పాపముచేయు శోధనను నీవు జయించుదువు. ఇపుడు ఏమైతే మనము చేయుదుమో, దానిని బట్టి మన బహుమానములు పరలోకతములలో ఆధారపడి యుండును. (1 కొరింథీ 3:11-15).

## సైతాను ఎవరైయున్నాడు?

బహుగ గర్వించుటవలన సైతానుత దేవుని నూతముగానున్నపుడు పడద్రోయబడిన దూత, అతడు మన శత్రువు ఎందుకంటే దేవుని సంబంధమైన వాటన్నింటికి ఎదురు తిరిగుతాడు.

"నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి; మీ విరోధియైన అపవాధి గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదును అని వెదకుచు తిరుగుచున్నాడు. విశ్వాసమందు స్థిరులై వానిని ఎదిరించుడి" (1 పేతురు 5:8,9)

మన జీవితములో సైతాను పెడితే, నాశనము చేయును,త కావున జాగ్రత్తగా ఉండుడి, అని బైబిలు చెప్పుచున్నది (ఎఫెసీ 4:27) దయ్యము ఏమాత్రము పెద్దమనిషికాదు. అతడు మన బలహీనతలను చూచి, వాటిపై ఆటలాడుకొంటూ భయంకరముగా చేయును. దేవునిని విదేయతగా కలిగి, సైతానుత ఎదిరించిననట్లైతే అతడు మన యొద్ధ నుండి పారిపోవును. (యాకోబు 4:7)

"అపవాది మొదటి నుండి పాపము చేయుచున్నాడు గనుకత పాపము చేయువాడు అపవాది సంబంధి; అపవాది యొక్క క్రియలను లయపరుచట దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను". (1 యోహాను 3:8)

"ఆయన (యేసు) ప్రధానులను అధికారులనుత (దయ్యము) నిరాయుధలనుగా చేసి, సిలువచేత జమోత్సాహముతో వారిని పట్టి తెచ్చి బహాటముగా వేడుకకు కనుపరచెను". (కొలస్సీ 2:15)

అపవాది నిజము వాడు మన శత్రువు. అతని ఆయుధాలు ఒక్కటి అధైర్యపర్చుట, కాబట్టి జాగ్రత్తగా కనిపెట్టుము. (2 కొరింథీ 2:11) యేసు అపవాది (దయ్యములు) అధికారమును తంత్రములను ఎదిరించి సిలువపై జయించినప్పటికి, మనము యేసు ఉన్నాము (కొలస్సీ 3:3) కాబట్టి మనమును దయ్యములపై అపవాదిపై అధికారము ఇయ్యబడినది. మనము దేవుని యెదుట శుద్ధ హృదయముతో అపవాదిని ఎదిరించిన యెడల అపవాది మార్గము నీయవలసినదే, అదియు యేసు నామములోనున్న అధికారముతో గర్ధించవలెను. సైతాను పారిపోవును.

"అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచినవాని రుణాతిశయములను ప్రచారముత చేయు నిమిత్తము ఏర్పర్చబడిన వంశమును, రాజులైన యాజకు సమూహమును, పరిశుద్ధ జనమును దేవుని సోత్తయిన ప్రజలునైయున్నారు" (1 పేతురు 2:9)

## ప్రశ్నలు మరియు అంశములు :

1. క్రైస్తవుడైన నిన్ను నీవే ఏమీ చేయకుండా, వెంటనే పాపమును ఆపుజేసి, నీతిగా జీవించగలవని నీవు అనుకొనుచున్నావా? (కొలస్సీ 3:5–14; ఫిలిప్పీ 2:12,13; 1 యోహాను 1:8–2:2)

2 దేవుడు ఎపుడైనా మనలను శోధించునా? (యాకోబు 1:13–15)

3. యేసునకు సంబంధించి అపవాది ఇపుడు ఎక్కడ ఉన్నాడు? (ఎఫెసీ 1:19–23).

4. మన ఆలోచనను అపవాది (సాతాను ప్రభావితము చేయునా?

5. నిన్ను నీవు బలపర్చుబడుటకు ఈ వచనములను చదువుకొనుము; ఫిలప్పీ 4:13, యాకోబు 1:2–4, 1 యోహాను 4:4

## ప్రార్థన :

సర్వశక్తుడైన దేవా; నీవు నీ పై పాపభారమంతటిని మోసినందుకు నీకు వందనములు. నేను పాపము చేయబడుటకు శోధింపబడుదునని నాకు తెలియును, కాని, నా మార్గములో వచ్చు ప్రతీ శోధనలను జయించుటకు నాకు బలము దయ చేయుము. నేను నిన్ను వెంబడించి మరియు నిన్ను ఇష్టపడుచున్నాను. నీ వాక్కు వికకుండా సైతాను నన్ను అనేకమైన అభ్యంతరములు కలుగుజేయుచున్నాడని నాకు తెలియును. నీవు సైతానుపై విజయమును పొందియున్నావని, నాకు తెలియును, అందువలన నా జీవితమును నీకు అప్పగించు కొనుచున్నాను. ఇలా చేయుట ద్వారా, సైతాను నా వద్ద నుండి పారిపోవునని నేనెరుగుదును. ఈ మాటలు నేను బలవంతుడైన యేసు నామమున ప్రార్థించుచున్నాను. ఆమేన్.